REGD. NO. M. 3152 ప్రతి 3 అణాలు ESTD. 1930

# జమీన్‌రైతు

సంపుటి — 23
సంచిక — 18
★
4—5—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# ప్రజాపార్టీ నిర్మాణంతో ఆంధ్ర రాజకీయాలలో రానున్న చిక్కులు

## గుంటూరు బోర్డు అధ్యక్షపదవి?
## ఏలూరు మున్సిపల్ వ్యవహారాలు?
## విశాఖపట్టణం ఛేర్మెన్ పదవి?
## విజయవాడ కౌన్సిల్ రద్దు?

● మా విజయవాడ విలేకరి ●

నెల్లూరు రాజయ్యగారి రాజీనామా అనంతరం గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షపదవి ఎవరికి అనేసమస్య నూత్న రాజకీయ వాతావరణంలో క్లిష్టతరమైంది. జిల్లాబోర్డు సభ్యులలో హెచ్చుమంది కరణం రామస్వామి అధ్యక్షుడుగా వుండాలంటున్నా, లక్ష్మీనారాయణ గారు మొదలయిన వారి సహాకారంతో నెల్లూరు, రాష్ట్ర కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయింపబడుతూ, ఒక సంవత్సరం తర్వాత రాజీనామానిచ్చి, కరణం అధ్యక్షుడుగా ఎన్నికోబడాలని తీర్మానించబడింది. తీర్మానంప్రకారం నెల్లూరు రాజీనామాకరకు సక్రమంగానే కథ నడిచిపోయింది.

నెల్లూరు రాజీనామాకుముందే రాష్ట్రకాంగ్రెసు రద్దయింది. అందుచేత మంత్రివర్గీయుల సహాయ, సహకారాలతో కరణం నే ఎన్నికోవాలనే తీర్మానం భారత కాంగ్రెసు పునరుద్ధరించునట్లు చేయగలిగాడు. ఇంగ్లీషులో సామెతవుంది. గుర్రాన్ని నదికి తీసుకువెళ్ళగలంగాని నీళ్లు తాగించగలమా అని. అలాగ ఢిల్లీనుండి తీర్మానమైతే పునరుద్ధరించబడిందిగాని ప్రయోజనశూన్యమైంది.

రాష్ట్ర కాంగ్రెసు రద్దుతో, మంత్రివర్గీయుల పంచ చేరటంతోను మొదట్లో కరణం అధ్యక్షుడు కావాలని తాపత్రయపడ్డ యువక బృందంలో ఉత్సాహం సన్నగిల్లింది. అంతేకాక ముగ్గురు, నలుగురు యితర అభ్యర్థులు రంగాగారి వర్గమునకు చెందిన వారికే. మేమే ఎందుకు కాకూడదు అనే ధోరణిలో పడ్డారు. పదవివచ్చిన తర్వాత ఒక పరిహారంగాయితే చేజేతులా వదులుకునేవారు ఎందరోవుండరు కదా! ఏకారణం చేతనైతేనేం ప్రెసిడెంటు హోదా చలాయించడానికి అవకాశం దక్కిన వైస్ ప్రెసిడెంటు వీలయినన్నిరోజులు యీ పదవిలో వుండాలనే ప్రయత్నం చేయడం సహజమేకదా.

చివరకు ఏలాగయితేనేం ఒకసారి అధ్యక్షుని ఎన్నికకు మీటింగుపెడితే, వై ఎలక్షను వచ్చి, ప్రమాణస్వీకారం చేయని ఒకసభ్యుడు ఎన్నిక జరగకూడదని వేసిన దావాతో ఆగిపోయింది. ఆ సభ్యుడు వైస్ ప్రెసిడెంటు మనిషేనంటారు. ఏది ఏమయినా, ఆ మీటింగు వాయిదాతో కరణంకు మిగిలిన కాస్త అవకాశాలు కూడా గంగపాలయినాయి.

1945 లో ఎన్నికలలో శాసనసభకు నిలబెట్టక పోయినప్పుడు రంగాగారివర్గంలోచేరి, అంతకుముందు, ఆ తర్వాతకూడా మంత్రివర్గీయుల నాయకత్వాన్నే వుంటున్న కరణంయీ దెబ్బతో ప్రజాపార్టీ వైపోతాడా.

ఇక "అధ్యక్షుని" ఎన్నికకు తేది నిర్ణయించవల్సిందని "రిక్విజిషను" వైసు ప్రెసిడెంటుకు వెళ్లిందంటున్నారు.

అయితే గియితే రంగాగారి వర్గమంతా డిస్ట్రిక్టు బోర్డులో "ప్రజాపార్టీ" కాబోవడం తథ్యమట. మంత్రివర్గీయులకు పెద్ద బలంలేదట. అందుచేత కరణంకు అవకాశాలు లేనేలేవని రాజకీయ జ్యోతిష్కులు తేల్చేసినా, ఎవరు గాగలరో చెప్పలేకుండా వున్నారు. మళ్లా "నెల్లూరు" కావడానికి ప్రయత్నాలుచేస్తున్న వారుకూడా వున్నారట.

కాంగ్రెసులోనుండి రంగా, ప్రకాశం గార్లు చీలి 'ప్రజాపార్టీ' నిర్మాణంలో నెల, రెండునెలల క్రిందట సక్రమంగా ఎవరంటే వారు అధ్యక్షుడయ్యే పరిస్థితులన్నీ తల్లక్రిందులయ్యాయి. ఇంక యిప్పుడు ఎవరిని ఆ అధ్యక్షపదవి వరించనున్నదో! ప్రజాపార్టీ అధ్యక్షుడువస్తే బోర్డునే రద్దుచేయించడానికి 'మెటీరియల్' జాగ్రత్త చేస్తున్నారంటారు.

\+ \+ \+

గుంటూరు, ఏలూరు మునిసిపాలిటీలకు బడ్జెట్టు పాసు చేయనందుకు ఎందుకు రద్దు చేయరాదో తెలియజేయవల్సినదిగా ప్రభుత్వం తాఖీదులు పంపితే, ఒక్కసారి రెండుకౌన్సిళ్లు కళ్లుమూసుకొని పాస్ చేశాయి. గుంటూరు మునిసిపాలిటీ వ్యవహారంలో యస్. వి. యల్. నరసింహారావు, ఆయన అనుచరులను వెనక్కునెట్టి మిగతవారందరూ—ఏవిధంగా నయితేనేం ఒక్కటి కావడంచేత కౌన్సిలు రద్దుచేయించాలనే ప్రయత్నం సాగలేదు.

కాని ఏలూరు వ్యవహారమటికాదు. మనకు కాకపోతే ఎవరికీ కాకూడదనే పద్ధతేకాదు వారిది. కౌన్సిల్ సాగుతూవుండవల్సిందే కార్యక్రమం స్తంభించవల్సిందే.

కౌన్సిలు సభ్యులలో కాంగ్రెసు పార్టీలో ఛేర్మన్ పార్టీకి రెండు ఓట్లుమాత్రం మెజారిటీ. కౌన్సిలులో ఛేర్మన్ కీర్ల బ్రహ్మయ్యకు ప్రత్యర్థి దామెర్ల వెంకట్రావు, కాంగ్రెసు పార్టీలో బ్రహ్మయ్య మొదట్లో కొమ్మారెడ్డి పార్టీగా వుంటూవచ్చినా, కొన్నాళ్లకు మంత్రివర్గీయులలో కలిసిపోయారు, ఎందుకంటే అధికారంలోవున్న బ్రహ్మయ్య చేస్తున్న తప్పులు పదవీభ్రష్టుని చేయడానికి చాలవని మంత్రివర్గీయులు చేసిన హెచ్చరింపులు లేకుండా ఆయన ఆటువే రాడు. అక్కడనుండి కొమ్మారెడ్డివర్గం ఆయనను దింపాలని చేసిన ప్రయత్నం వృధాఅయింది. ఆవిధంగాచేసిన ప్రయత్నాలలో బడ్జెట్టును పాసు కానీయకుండా చేయడం ఒకటి. అందులో దామెర్లది ప్రముఖపాత్ర.

వెంకట్రావుకు యింతపట్టుదల కలగడానికి ఒక కారణంచెప్తారు. బ్రహ్మయ్య ఎన్నికలసమయమప్పుడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షత్వం వెంకట్రావుకు వదిలివేయాలని. రెండో సంవత్సరం వచ్చేసరికి వెంకట్రావుకు పోటీకల్పించి, బ్రహ్మయ్య ఆయనను బలపరిచాడు. వెంకట్రావు ఓడిపోయాడు ఆ సంవత్సరం. అదిప్రారంభం.

కౌన్సిలు రద్దవడం ఎవరికీ యిష్టంలేదు. అందుకోసం బలవంతంగా బడ్జెట్టును పాసు చేయించారు. రద్దుభయం తప్పిపోయినా, ఇంతలోనే ఛేర్మన్‌పై విశ్వాసరాహిత్య తీర్మానం నోటీసు సంచలనం కలుగచేసింది. తీర్మానం చర్చకు వచ్చేసరికి తగినంత బలంలేకగానో చర్చించ నక్కరలేకనే కౌన్సిలు హాలునుండి బయటకువెళ్లారు. అప్రయత్నా ఎన్నికయిన మర్నాడే సంజీవరెడ్డిగారు తాఖీదు పంపారుకూడాను—విశ్వాసరాహిత్య తీర్మానా

—తరువాత 7 వ పేజీలో

6-5-51

నెల్లూరు టౌన్‌హాల్లో సా॥ 7 గంటలకు

సుప్రసిద్ధ సినిమా సంగీత దర్శకులు

ఘంటసాలవారి గానం

బలే బలే పాటలు ★ భేషైనటువ్యానులు ★ మధ్యమధ్య డ్యాన్సులు ★ అందుబాటు రేట్లు

రేట్లు: రూ 5, 3, 2, 1 టిక్కెట్లు 'జమీన్‌రైతు' ఆఫీసులోను, హాలువద్దను దొరుకును.

# సేద్యావసరాలకోసం రైతులకు అప్పివ్వడానికి, వారి ఋణార్హత ప్రతిబంధకం కాగూడదు

కాంగ్రెసు వ్యవసాయ సంస్కరణల సంఘమువారి నివేదికనుండి నాలుగు అధ్యాయాలు పూర్తిగా ప్రకటింపబడ్డాయి. 5 వ అధ్యాయం కొంత పూర్తి అయింది.

ఈ 5 వ అధ్యాయంలో వ్యవసాయ ఆర్థిక విధానాన్ని గూర్చియూ, రైతాంగపు ఋణగ్రస్తతను గూర్చి చర్చించబడింది. 'ఋణభారంతో పీడింపబడుతున్న రైతులకు. వారి శక్తి ననుసరించి, విధిగా వారి అప్పులు తగ్గించేయాలని, వ్యవసాయ కూలీల అప్పులు పూర్తిగా త్రోసివేయాలని కమిటీవారు సిఫారసుచేశారు. వడ్డీ వ్యాపారస్థులపై విధించవలసిన నియమ నిబంధనలను కొన్నింటిని సవివరంగా తెలిపారు.

రైతాంగానికి సంస్థలద్వారా ఋణ సౌకర్యాలు కలిగించే విషయాన్ని గూర్చి కమిటీ వారి అభిప్రాయాలను గతవారం వ్యాసంలో తెలుసుకొన్నాం.

వెనుకబడ్డ ప్రదేశాల విషయాన్ని గూర్చీ, వ్యవసాయ ఆర్థిక విధానంలో అనుసరించవలసిన నూతన దృక్పథాన్ని గూర్చి కమిటీవారు వెలిబుచ్చిన అభిప్రాయాలను ఈ వ్యాసం తెలుపుతుంది.

—ఎడిటర్

నానావతి కమిటీవారు సూచించినట్లు అభివృద్ధి పొందిన ప్రదేశాలకు కోఆపరేటివ్ సొసైటీలు సరిపోగలవు. కానీ వెనుకబడిన ప్రదేశాల విషయంలో క్రొత్త విధానాన్ని అనుసరించవలసి వుంటుంది:—

(1) ధాన్యం, వస్తువులకు ఏకంగా డిపోలు;

(2) వ్యక్తులకు, సొసైటీలకు అప్పలిచ్చే వ్యవసాయ బ్యాంకులు, మరియూ,

(3) కోఆపరేటివ్ సొసైటీలు.

ప్రతిసారీ ఋతుపవనాలవల్ల వర్షం కురియని ప్రదేశాలకు, లేక అప్పుడప్పుడూ వరదలవల్ల నష్టపడే ప్రదేశాలకు దేనికి గానీ ప్రభుత్వం ఇచ్చే ఉచిత ధనసహాయానికితోడు తక్కువ రేట్లకు ఆర్థిక సహాయంకూడా కలిగించాలి. ప్రత్యేకంగా వెనుకబడ్డ రైతాంగంకలిగి, నిరంతరం కరువు ప్రదేశాలుగా వుండేవాటిని మొట్ట మొదట, దీర్ఘకాలపు అభివృద్ధి, పునరుజ్జీవన కార్యక్రమంద్వారా సాధారణ అంతస్థుకు పైకి తీసుకొని రావాలి. ఇందు నిమిత్తం ల్యాండు కమీషనుకు ధనవసతి కలుగచేయాలి. అసలు ఈ డబ్బు మొత్తం నిర్ణయించడం ప్రొవిన్షియల్ రూరల్ ఫైనాన్సుబోర్డు వారిచే చేయబడాలి.

## ప్రొవిన్షియల్ రూరల్ ఫైనాన్సుబోర్డు

సంస్థలమూలంగా ఋణవసతి కలిగించే వేర్వేరు శాఖలను ఏకోన్ముఖంగా తీసుకొని రావటానికి, ప్రొవిన్షియల్ ల్యాండు కమీషనుకు అనుబంధితమై ఒక ప్రొవిన్షియల్ రూరల్ ఫైనాన్సుబోర్డు వుండాలి, మంత్రివర్గంలోని ఆర్థిక శాఖనుండి ఒక ప్రతినిధి, ల్యాండుమార్టుగేజి బ్యాంకునుండి ఒక ప్రతినిధి కోఆపరేటివ్ బ్యాంకునుండి ఒక ప్రతినిధి, ల్యాండు కమిషన్‌చే నామినేట్ చేయబడిన ఒక ప్రతినిధి దీనిలో సభ్యులుగా వుండవచ్చు.

భారత వ్యవసాయదారులు తీసుకొనే అప్పుల స్వభావాన్ని గూర్చి ఇంతకు ముందే మేము ప్రస్తావించి వున్నాము. సాధారణంగా ఈ అప్పులు చాలావరకు లాభం కలుగ చేసేరకం కావని నిశ్చయమైనా, మనం సేకరించిన లెక్కలనుబట్టి ఈ లెక్కలు సమగ్రమైనవి కాకపోయినా, రైతులలో ఎక్కువమంది సేద్యం కొరకైన ఖర్చులకే ఈ అప్పులు తీసుకోవలసి వస్తుందని రుజువవుతుంది. అయినప్పటికీ, లాభానికి ఉపయోగపడని అప్పులు చేయకుండానూ, అప్పులిచ్చే వాడి వద్దకు వెళ్ళకుండానూ రైతులలో ప్రచారం సాగించాలనే మా అభిప్రాయం. సెంట్రల్ బ్యాంకులలోని 'ఫీల్డు స్టాఫ్' ఉద్యోగుల సహాయంతో గ్రామ జీవితం పునర్నిర్మాణం చేయడంకోసం, సెంట్రల్ బ్యాంకుల్లో ప్రా[illegible]వున్న "విద్య-ప్రచారములకొరకైన నిధినుంచి కావలసినంత డబ్బును వినియోగించుకోవచ్చునని నానావతి కమిటీవారు చేసిన సూచనను, ఈసందర్భమున మేము, అంగీకరిస్తున్నాము.

## వ్యవసాయ ఆర్థిక—నూతన దృక్పథం

ఇంతవరకూ మేము, వ్యవసాయార్థికానికి సంబంధించిన వివిధ సమస్యలను గూర్చిన్నీ, ఆ సమస్యలపై వివిధ సంఘాల అభిప్రాయాలను గూర్చిన్నీ సమీక్షించాము. ఇక, మేము ఊహించే వ్యవసాయ విధానానికి సముచితంగా వుండగల వ్యవసాయ ఆర్థిక విధానంలోని ప్రధాన లక్షణాలను గూర్చి క్లుప్తంగా సూచిస్తాం.

రాబోయే అధ్యాయాలలో మేము భూమిని సమాజ ఆస్తిగా పరిగణిస్తున్నామనీ, దాని వినియోగం ప్రభుత్వ నియమానుసారం జరిగి తీరవలెనని భావిస్తున్నామనీ స్పష్టపరిచాము. మన ఆర్థికంలో వ్యవసాయం మిక్కిలి ముఖ్యమైంది గనుక భూమిని చాలా సద్వినియోగం చేసుకొని సాధ్యమైనంత ఎక్కువ ఫలితాలను సాధించాలని మేముకోరటం సహజమే. కాని అతిముఖ్యమైన వస్తుమాత్రం ఒకటివుండనే వుంది—వ్యక్తిగత ప్రతిభ అభివృద్ధిచెందటానికి సంపూర్ణమైన అవకాశం వుండితీరాలి.

వ్యవసాయంలో ఎక్కువ సామర్థ్యం ప్రదర్శించ గలమంటే సకాలంలో, చాలినంత డబ్బు చేతిలో వుండటం అత్యవసరమైన ఒకనిబంధన అనేది వాస్తవం, ఇందుకు సహకారం, అదన్ని ప్రాథమికమైన ఆయుధమని పలువురి అభిప్రాయంగా మేము ఇదివరకు వ్రాసిన దానినిబట్టి తెలుస్తున్నది. కానీ ఈ దిశలో సహకారోద్యమం ఎక్కువగా పురోగమించలేదు. ఈ మందగమనానికి అనేక కారణాలు చెప్పారు. కానీ నేడు సూచించబడే ఈ నిరోధ హేతువులన్నింటినీ తొలగించినాకూడా, సహకారోద్యమానికి అధిగమించ సాధ్యంకాని ఒక అడ్డంకి మాత్రం నిలచిపోతుందని మా అభిప్రాయం.

కో-ఆపరేటివ్ ఋణ విధానవ్యాప్తికి రైతు యొక్క ఋణస్వీకార యోగ్యత హద్దు కల్పిస్తున్నది. ఋణస్వీకార యోగ్యతవుండే రైతుకు మాత్రం ఋణం ఇవ్వబడుతుందనేది ప్రత్యక్ష సిద్ధాంతంగానే పరిగణిస్తున్నారు. సంఘటితమైన ఏ ఋణసంస్థ అందుకు భిన్నంగా నడుచుకోవడం తెలివితక్కువగా వుంటుందిగదా!

అయితే, మన దేశంలోని వ్యవసాయదార్లలో ఎంతమంది, కనీసపు వారి సేద్యపు పనులకు అత్యవసరమైన మేరకు అప్పుపుచ్చుకోగల యోగ్యతకలవారున్నారు? ఏవిధంగా చూచినా ఈ సంఖ్య చాలా చిన్నదిగానే వుంటుంది. తమ అర్హతకు మించిన అప్పుతో అవసరంగల అధికసంఖ్యాకులైన రైతులకు సంఘటితమైన ఋణ సంస్థ దేనిలోగానీ, ముఖ్యంగా, సహకార సంస్థలో అప్పు ఇవ్వబడదు. సహకార విధానం అన్‌లిమిటెడ్ లయబిలిటీ సూత్రం మీద ఆధారపడివుందిగనుక, అయితే వ్యవసాయంద్వారా శ్రేష్ఠతమమైన ఫలితాలు పొందాలంటే - అందులోనూ వ్యవసాయంలో సామర్థ్యం అనేది రైతుకు వ్యక్తిపరంగా సంబంధించినదిగా గాకుండా, జాతికంతటికీ చెందినదిగా భావించే పక్షంలో - అటువంటి పరిస్థితులు దుర్భరమవుతాయి.

—తరువాయి 14 పేజీలో

### కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల సంఘం



మీరు ప్రతివారం చదువుతున్న వ్యవసాయ సంస్కరణల నివేదికను తయారుచేసిన సభ్యులు, వారి ఉద్యోగవర్గము. కూర్చున్నవారు ఎడమనుండి కుడికి: ఘులాం ప్రసాద్ వర్మ, యస్. దాస్‌గుప్త, జె. సి. కుమారప్ప, (అధ్యక్షులు), ఓ. పి. రామస్వామి రెడ్డియార్ ఆచార్య రంగా: నిల్చున్నవారు పి. హెచ్. సేపోహా, టి. వి. రాఘవులు, కె. మిత్రీ (సెక్రెటరీ), వాన్‌జేన్ మూలవ్య (సహాయ సెక్రెటరీ), రతన్‌లాల్, యం. యల్. దాంతవాలా.





## శుభకార్యములకు

వెంకటగిరి సరిగె సాదాచీరెలు — కోయంబుత్తూరు — కాంచీవరం — వరయూరు
నేతచీరెలు — బెంగుళూరు — బెనారస్ — కొళ్ళేగాల్ — బెంగాల్ — మైసూరు
సిల్కు చీరెలు — జార్జెటు — ప్రింటెడ్డుసారస్ — లినన్ సిల్కు సారస్,
పైనాపిల్ — సిల్కుసారస్.
ఇతర యింకా ఎన్నో రకములు క్రొత్తగా వచ్చియున్నవి

అందరికీ అందుబాటులో యున్నవి

నవనాగరిక వస్త్రాలయం

* * * లక్ష్మీ స్టోర్సు * * *

చిన్నబజారు — నెల్లూరు

# చిత్రజగత్

ఆముంచర్ల

## సుప్రసిద్ధ హిందీసినిమానటుడు శ్యామ్ అస్తమయం

సుప్రసిద్ధ హిందీనటుడు "శ్యామ్" మరణించాడు.

ఈ విషాద సంఘటన జరిగింది - పోయిన బుధవారంనాడు. ఏప్రెలు 25 తేదీనాడు. నిజంగా అది దుర్దినమే. బొంబాయి నగరమంతా కన్నీరు పెట్టుకొన్నదానాడు. పత్రికలలో ఈ వార్త చదివి యావత్ భారతదేశమూ విలపించింది. భారతదేశమేగాదు, ఆ నటుని కీర్తి ప్రసరించిన ప్రతి ప్రదేశం శోకించింది. ఇంకా ముప్ఫయి రెండేండ్లు నిండాయి. ఇంత చిన్న వయస్సులోనే ఆయుస్సు నిండిందా-అయ్యో అననివారే లేరు.

పాపం, ఆమె ఎంత దుఃఖిస్తున్నదో కదా! పసితనములోనే భర్తృవియోగం దాపురించిన ఆ అభాగ్యురాలికి మన ఊరటపలుకులు ఓదార్పు చెప్పగలవా, హృదయానికి శాంతినివ్వగలవా?

అంతకంటె దురదృష్టవంతుడు, ఆ చిన్నారి సుతుడు. ముక్కుపచ్చలారని ముద్దుకుమారుడు.

ఎంత హఠాత్తుగావచ్చింది ఈ మరణం! ఎంత విచిత్రంగా దాపురించింది ఈ చావు.

ఫిల్మిస్తానువార్ల "షబిస్తాన్" చిత్రం ఔట్ డోర్ షూటింగుకు ఆనందంతో వెళ్లడం-గుఱ్ఱం ఎక్కడం! అదేనా అతను చేసినతప్పు. ఆగుఱ్ఱం కూడా ఎంత దుఃఖిస్తున్నదో - తన వీపుమీద ఎక్కిన సుందరుడు పొరపాటున పడ్డాడు - పోనీ పడితేమాత్రం బ్రతకగూడదా? పడినకొన్ని గంటల్లోనే ప్రాణంవిడిచి వెళ్లిపోయేసరికి లోకమంతా తన్నెంత నిందిస్తుందోకదా? నీ పాడు గుఱ్ఱమని ఎంతగా దూషిస్తున్నారోకదా?

ఎన్ని అనుకుంటేమాత్రం పోయినవాడు తిరిగివస్తాడా?

శ్యామ్ చాలా ఆకర్షణీయమైన విగ్రహం. మంచి నటుడే. మొట్టమొదట నిన్న మొన్నటిదాకా ఎన్నో చిత్రాలలో నటించాడు; ఎన్నింటిలోనో నటించవలసినవాడు! నటుడే గాదు. మంచి స్పోర్ట్సుమన్. చాలామంది స్నేహితులను సంపాదించుకొన్న భాగ్యశాలి. భార్యను, బిడ్డను, బంధువులను, స్నేహితులను తన్ను ప్రేమించే అశేష ప్రజానీకాన్ని-అందరినీ దుఃఖంలోముంచి శ్యామ్ బుధవారంనాడు దివి చేరుకొన్నాడు.

దుఃఖాశ్రువులతో అతన్ని స్మరిస్తూ శ్యామ్ అకాలమరణానికి సానుభూతి తెల్పడంకంటే ఇంకేమి చేయగలం!

---

## భారతదేశంలో సినిమా ఉత్సవం జరపాలని ప్రయత్నం

వచ్చే సంవత్సరం, ఇండియాలో సినిమా ఉత్సవం ఒకటి ఏర్పాటుచేయడానికి శ్రీ యం. భవనానిగారు ప్రయత్నిస్తున్నారు.

—భవనానిగారు భారత ప్రభుత్వఫిలిమ్సు శాఖకు అధికారిగా వుంటున్నారు. ఈ ఉత్సవంలో జపాన్, చైనా, సయాం, ఇండోనేసియా దేశాల చిత్రాలుకూడా ప్రదర్శింప చేయాలని ప్రయత్నం.

---

### డాక్యుమెంటరీ చిత్రాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

★

ప్రభుత్వ ఫిలిమ్సు శాఖను రద్దుచేయాలనుకొన్న నిర్ణయం మార్చుకొన్నామని, కానీ ఈ ఏడు వారు నిర్మించే చిత్రాలసంఖ్య తగ్గించబడుతుందని మన సమాచారశాఖ మంత్రి దివాకర్ గారు వెల్లడించారు.

డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం విషయంలో ప్రయివేటు నిర్మాతలకు ప్రోత్సాహమివ్వడానికై ప్రభుత్వం ఈ ఏడు 12 ప్రయివేటు డాక్యుమెంటరీ చిత్రాలను కొనదలిచిందట. పోయిన సంవత్సరం కొన్నది ఆరే.

---

## సినిమా వార్తలు ★

### శాంతారాంగారి "దహేజ్" మహాత్మ్యమా?

ఇటీవల ఢిల్లీలో ఏర్పాటుచేయబడ్డ ప్రత్యేక ప్రదర్శన సందర్భంలో శాంతారాంగారి "దహేజ్" చిత్రాన్ని ఇరవైమందికి పైగా పార్లమెంటు మహిళాసభ్యులూ, నూరుమందికి పైగా ఇండియన్ మిషన్సరీసు మహిళలు సందర్శించారు. ఈ "దహేజ్" చిత్రప్రదర్శనానంతరం పార్లమెంటులో "వరకట్నంబిల్లు" ప్రవేశపెట్టినట్లు వార్త వచ్చింది. దీనిప్రకారం వరకట్నం ఇచ్చినవారు పుచ్చుకొన్నవారు, తీవ్రంగా శిక్షింపబడతారట!

ఈ బిల్లు రావటానికి "దహేజ్" చిత్రం తన ప్రభావాన్ని పార్లమెంటు మహిళా సభ్యులపై ప్రసరించే వుంటుంది.

ధన్యుడవయ్యా శాంతారాం,
దహేజ్ చేసెను ఉపకారం.

◆ ◆ ◆

### ఆసిఫ్‌గారి అనార్కలీ ఆగిపోయింది.

అనార్కలి కథను హిందీలో సినిమా తీయాలని ఇద్దరు నిర్మాతలు తలపెట్టినట్లు గత వారం "జమీన్ రైతు"లో చదివేవుంటారు. కమల్ అమ్రోహి దర్శకత్వంలో ఫిలింకార్ వారు నిర్మించే "అనార్కలి" ఒకటీ, కె. ఆసిఫ్ దర్శకత్వంలో "మొగల్-ఏ-ఆజామ్" అనే పేరుతో ఇంకో అనార్కలి. ఆసిఫ్ తన ప్రయత్నాన్ని విరమించుకొన్నట్లు వార్త వచ్చేసింది. ఈ నిర్ణయంకూడా విచిత్రంగా జరిగింది-వుండే తమాషా అక్కడే!

దిలీప్ కుమార్ ఆసిఫ్‌ను కలుసుకొని ఇలా చెప్పాడట.

"నన్ను కారణం అడగొద్దు. నాకోసం, "మొగల్-ఏ-ఆజామ్" తీయడం మానేయాలి. సరేనా?"

ఆసిఫ్ సిగరెట్ దమ్ము బాగా లాగి, 'యస్' అన్నాట్ట!

◆ ◆ ◆

### అమ్రోహిగారి "అనార్కలీ" షూటింగు

ఏప్రిల్ 15 తేదీ ఆదివారంనాడు బొంబాయిలో చాలా చిత్రాలకు ముహూర్తం జరిగిందట. అందులో "అనార్కలి" ఒకటి. ఫిలింకార్ వారు తయారుచేస్తున్న ఈ అనార్కలి ప్రారంభోత్సవానికి 500 మందికి పైగా ఆతిథ్యం స్వీకరించారట.

◆ ◆ ◆

### హిందీలో జూపిటర్‌వారి "మర్మయోగి"

"మర్మయోగి" పేరుతో తెలుగు తమిళ భాషల్లో వచ్చిపోయిన జూపిటర్ వారిచిత్రం, "ఏక్ థారాజా" అనే పేరుతో హిందీలో తయారైంది.

హిందీ డైలాగ్సు పండిత సుదర్శన్ గారు వ్రాశారట. ప్లేబ్యాక్ పాటలు ముఖేష్, లతా మంగేష్కర్, షంషాద్ బేగం, కోహ్రాబాయి పాడారట. అంటే హిందీసినిమా ప్రపంచంలో పేరు మోగుతున్న కలకంఠులందరూ నన్నమాట!

దర్శకుడు రామనాథ్ అని తెలిసిందేగదా!

హిందీ మర్మయోగి ఏవిధంగా జయించుకొస్తాడో, ఆ మర్మం ఎక్కడుందో వేచి చూద్దాం.

◆ ◆ ◆

## ఊఁ... తర్వాత...

తర్వాత ఎంత పసైందనుకొన్నారు! ఆ వెళ్లడం-వెళ్లడం ఒక వారంగడచింది, రెండో వారం వచ్చింది. రోజులు ఒకరికోసం ఆగవుగా-మరి-

మళ్లీ కబురువస్తే అమ్మాయిని తీసుకొని ఆ ఫిల్మ్ కంపెనీకి వెడదాం అని కూర్చున్నారు తల్లిదండ్రులు.

'ఆ. వాళ్లు పిలుస్తారా, ఏమిటి? అవసరం మనదిగదా-మళ్లీ మనం వెడితే నామోషా ఏమిటి?' అని పినతాత సూచనలుగలిగి ఊబలాట పడుతున్న ఆ చిన్నారి పట్టుబడుతోంది.

ఆఖరికి ఆ పృథయులమధ్య ఆ రోజు సగల్లా గడిచింది. ఎలాగైనా యీరోజు ఆ కంపెనీకి వెళ్లితీరాలి అనే పట్టు విగ్గింపుకొందు నగాను, చీకటిపడ్డానంతి ధైర్యంతో బయల్దేరింది ఆ పిల్ల.

—తరువ 11 వ పేజీలో



పెర్గూసన్ ట్రాక్టరు, 24. హార్సుపవర్. (పవర్ తిరోవిణ)
సులభంగా పనిచేయడానికి సాధ్యమైనవి, మంచినటుత్వం కలిగినవి, ఉచితంగా 'సర్వీస్' లభ్యపరచగలవీ అయిన ట్రాక్టర్లతో పనివుంటే అధునిక రైతుకు ఫెర్గుసన్ ట్రాక్టర్లు, ఉపకరణాలు అత్యవసరం. ఉపకరణాదుల వివరాలు మీకు సమీపంలోవుండే డీలరునుఅడిగి తెలుసుకోవచ్చు.

రు 6900/- లు
మద్రాసు డిపోవద్ద.

—: డీలరు :—
కమాని ఇంజనీరింగు కార్పొరేషన్ లిమిటెడ్,
పారీ మేన్షన్, 7, కోన్నమ్మ స్ట్రీట్-బ్రాడ్వే-మద్రాసు.2

FERGUSON SYSTEM

# ఎలక్షన్ సన్నాహాలు

—పరిశీలకుడు.

ఎన్నికనేడి పెద్ద ఏనుగో, సింహమో?
దూమొ, ప్లేగొ, లేక భూమిఅదురో?
అట్లుగాక మంచి అమృతంపు సందడిమో
ముంగిటొచ్చినిలిచె, మొక్కరయ్య!

వసంత కాలంఆసన్నమైనది. వృక్షజాలమంతా పండుటాకులను వదల్చుకొని పళిపున్న ఫల కోభితమై ఒప్పారుచున్నది ప్రకృతిదేవత.

అల్లే ఎన్నికల వసంతంగూడా సంప్రాప్తమైంది. అన్ని పక్షాలు తేజ్జాని చైతన్యవంతమై మందిమార్బలంతో సమరసన్నాహానికి ఆయత్తమౌతున్నవి. ఈదినంవరకు రోపిస్ట్, పార్టీలు మున్నగు ప్రజా వ్యతిరేక కార్యక్రమంలో నిమగ్నమైయున్న కమ్యూనిస్టుపార్టీ గూడా పద్ధతులు మార్చుకొన్నట్లునటిస్తూ ఎలెక్షన్ రంగం మీదకు తయారౌతున్నది. తిరుగా జ్యోతినాయకత్వమువస్తున్నదని అంటున్నారు. పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టుపార్టీ పేరు రంగు మార్చుతున్నామన్నారు. హైదరాబాదు ఆతతాయిలు గూడా మందుగుండు పసర్చించి మా పద్ధతి గూడా మార్చుకొన్నామంటున్నారు. ఇది కేవలం మోస మిశ్రితమయిన ఎలెక్షను ఎత్తు.

సోషలిస్టుపార్టీ అన్ని స్థానాలకు పోటీపెడతామనీ, ప్రజా పార్టీ తో చేతులు కలుపతామనీ ప్రకటనలు చేస్తున్నారు.

ప్రజా పార్టీ కాంగ్రెసునుండి చీలి అన్ని జిల్లాలలోను తమ పక్షబలాన్ని పెంపొందించ కోడానికి ప్రయత్నిస్తున్నారు. నాయకుడుగా ప్రకాశంగారినే ఎన్నుకొన్నారు. వీరుగూడా కాంగ్రెసు అభ్యర్థులందరికీ పోటీపెడతామంటున్నారు.

రిపబ్లికన్‌పార్టీ అని ఇప్పటికి నాంనిపాని లేని ఒకపక్షం తమపార్టీతరఫున నిలబడ దలచుకొన్నవారంతా శాసనసభాభ్యర్థి ధరఖాస్తులు పంపుకోవలసిందని పత్రికలలో ప్రకటనలు చేసారు. దీనికి హెచ్. డి. రాజా ప్రభృతులు నాయకత్వం వహించారు.

కాంగ్రెసుసంస్థ అంతా మనదేగదా అనే మత్తుతో ఏకార్యక్రమమూలేకుండా ఏప్రచారమూలేకుండా ప్రజలతో సంబంధములేని నాయకులను, పర్మిటుదార్లను, లైసెన్సుదార్లను, అవకాశ వాదులను, స్వార్థపరులను నమ్ముకొని మునించివట్లు కూర్చున్నది.

ఇవిగాక, ఏఆదర్శాలులేని ఏగాలికా చాప ఎత్తే వ్యక్తులు ఏపార్టీలో వీలుంటే ఆపార్టీలో దూరడానికి స్వంత పలుకుబల్లీను, స్వంతకార్యక్రమాలను సృష్టించుకుంటూతయారవుతున్నారు.

ఇక ప్రజలు అన్నిపక్షాల కార్యక్రమాలను ఆదర్శాలను పరిశీలించి తమకర్తవ్యమేమిటాఅని తేల్చుకోవలసిన అవసరం ముంచుకొచ్చి కూర్చున్నది. ఇక "కిమకర్తవ్యం" అనే విషయాన్నిగూర్చి ముమ్ముందు చర్చించుకుందాం.

* * *

స్థానికంగా:— నెల్లూరు మండలంలోగూడా ఎలక్షన్ వాసనలు గుమాళిస్తున్నవి. కొత్త పత్రికలు, క్రొత్త సభ్యులు వివిధ రంగులు పూసికొని రంగంమీదకు సిద్ధమవుతున్నారు. తెరవెనుక ఏమో కలకలము అవ్యక్తధ్వనితో వినవస్తున్నవి.

* * *

కొత్త పత్రికలు:— "సెటురాయి" అనే వారపత్రిక ఈ మధ్య వెలువడినవిషయం పాఠకులకు తెలిసినదే. దీనికి ఎలెక్షన్‌తో సంబంధం లేదనే అంటున్నారు.

నెల్లూర్ న్యూస్:— దీని సంపాదకుడు ఇస్మాయిల్ అయినా, అతను ఏపక్ష సభ్యుడైనా పత్రికకు వెనుకప్రక్క మాత్రం ఎలెక్షన్‌కు సంబంధించిన ఒక పెద్ద అవ్యక్తశక్తి వున్న ట్లున్నది. ఇందులో శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి పినతల్లి కుమారుడు ఎరబోలు రామచంద్రారెడ్డిగారి మూర్తిమాత్రం ప్రస్తుతం మనకు ప్రత్యక్షం అవుతున్నది. ఆ వెనుక ఏమున్నదో తర్వాత చూద్దాం.

నవశక్తి:— ఇదిగూడూరునుండి పి. సి. రెడ్డిగారిచే కొత్తగా ప్రారంభింపబడినది. రెడ్డిగారు శాసనసభకు నిలుస్తాదట. వీరి చరిత్ర పాఠకులకు తెలిసినదే.

ఇస్మాయిల్‌రామయ్య:— వీరు అన్ని పక్షముల రాజకీయ రుచులు చవిజూచి వాటిని వదలుకొన్న ఒక అపూర్వ వ్యక్తి. దక్షిణ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గము తరఫున కాంగ్రెస్ స్వతంత్ర అభ్యర్థిగా నిలుస్తానని అప్పుడే బాకాలు దులుపుతున్నారు. సినిమాలలో దర్శనమిస్తున్నారు. కార్డులద్వారా కనపడుతున్నారు. మంచి పెద్దలు ముమ్ముందు.

ఇంకా కాంగ్రెసు అభ్యర్థులు, ప్రజాపక్ష అభ్యర్థులు, రిపబ్లిక్ అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు,హిందూమహాసభ అభ్యర్థులు ఇంకాఇంకా ఎందరో అభ్యర్థులు గ్రీన్ రూములో తయారవుతున్నారు.

ప్రజల్లారా మీరు ముందు నోరుజారకండి. పొరబడకండి. కావలసినంత వ్యవధియున్నది. హొరాహుషార్!

## సాహిత్యగోష్ఠి

# గేయ కవిత్రయం

శ్రీ గొల్లపాటి వెంకటసుబ్బయ్య

**★**

బసవరాజు అప్పారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు గేయ కవులుగా ప్రసిద్ధిగాంచిన కవిత్రయంలో వీరు మువ్వురు సమకాలికులే కాదు, సమ వయస్కులు. సమవయస్కులే కాదు సహచరులు, సఖులు.

కృష్ణశాస్త్రి గంధర్వుడుగాను, సుబ్బారావు నాయకుడుబోలగాను, అప్పారావు కేవలము కవిగాను, అవతరించారు కవితా లోకములో.

కృష్ణశాస్త్రిలో కవిత "ఆకులో ఆకునై" అంటూ బయలుదేరగా, నండూరి భావలో "గుండె గొంతుకలో కొట్లాడు" కొంటూ ఆరంభమైంది. బసవరాజులో "వన్నాపలేరీ శేఖ" అంటూ బయలుదేరింది.

కృష్ణశాస్త్రిది కృష్ణపక్షమైతే అప్పారావుది శుక్లపక్షము. సుబ్బారావుది సంసారపక్షము.

దేవులపల్లి ఊర్వశీ ప్రియుడు. బసవరాజు సౌదామిని ప్రియుడు. (ఆయనభార్య రాజ్యలక్ష్మమ్మకు నామాంతరము సౌదామిని) నండూరి యెంకిప్రియుడు.

గంధర్వుడైన కృష్ణశాస్త్రిది విరహవేదన. అప్పారావుది సుఖదుఃఖమిళితమైన మధురానుభూతి. సుబ్బారావుది అధికముగా ప్రణయానుభూతి.

కృష్ణశాస్త్రి ఈలోకపువాడు కాడు. అప్పారావు మనలో ఒకడు. సుబ్బారావు జానపదుడు.

కృష్ణశాస్త్రి బాధే మనకు భరించరాని బాధగాతోచును. నండూరిబావ యెంకితో నెనవలేని సౌభాగ్యవందాలుపొంది, పొందింపచేస్తాడు. అప్పారావు స్వీయ సుఖదుఃఖాలు మనకుచెప్పి మనవిగా భావింపజేసి ఆత్మీయతను పొందుతాడు.

కృష్ణశాస్త్రిది కలో ప్రపంచం, అప్పారావుది మనప్రపంచం, సుబ్బారావుది ప్రణయ ప్రపంచం. దేవులపల్లి కవి తేనెలలోగల పద లాలిత్యాన్నంతా తనగేయాలలో చూపెట్టాడు. జానపద కవితలోగల మాధుర్యాన్ని మనకు చవిచూపించాడు యెంకిపాటలు కర్త అప్పారావు నన్నకవితలోని హాస్యాన్ని పలుచోట్ల గనుచేశాడు.

మహాకవియైన కృష్ణశాస్త్రి సామాన్యులందరానిగాడేయున్నా జానపద కవియైన సుబ్బారావు పండితులకు అస్పృశ్యుడయ్యాడు. సహజకవియైన అప్పారావు అరసికులకు దూరమయ్యాడు.

వీరిలోని మైత్రి కవితలో గాన్పింపదు. కాని ముగ్గురూ కమ్మగా పాడగలపాటకులై నందున తమ కవితాప్రచారము చేసుకున్నారు.

---

## ముఖ్యవార్తలు

● ఈ సంవత్సరం అమెరికా రక్షణ బడ్జెట్ 6 వేల కోట్ల డాలర్లు (1 డాలర్= రూ 4–12–2 లు). ప్రపంచ మారణహోమానికి అమెరికా ఎట్లా ఆయత్తపడుతుందేది యీ అంకెలు తెలియపరుస్తాయి.

● కాశ్మీర్ మధ్యవర్తిగా అమెరికా [illegible] నియమింపబడ్డారు. ఇది ఇండియాకు సమ్మతంకాదు. కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తుకు ఓటర్ల లిస్టులుగూడా తయారవుతున్నవట.

● ఢిల్లీనుండి వెలువడు ఇండియన్ న్యూస్ [illegible] అనే ఆంగ్లదినపత్రిక సంపాదకవర్గ అధ్యక్షతను ఆచార్య కృపలానీ స్వీకరించారు. డెమొక్రటిక్ ఫ్రంటు ప్రచారసాధనంగా దీనిని వుపయోగించుకుంటారని వూహ. ఇదివరకే వీరిచేతిలో 'విజిల్' అనే ఆంగ్ల వారపత్రిక వున్నది.

—[illegible]

---

# ముందు జాగ్రత!

* * *

పెండ్లిరోజులు దగ్గరకొచ్చినవి

అందుకనే యెంతో వ్యయప్రయాసలతో మీ కోసం మరీ నరికొత్త డిజయిన్లతో యీ క్రింది సరకులు తీసుకవచ్చాము. చూచినవారు ఆనందించకపోరని మా విశ్వాసము

1. బెనారస్
2. బెంగుళూరు
3. కొళ్ళైగాల్
4. మైసూరు

సిల్కు చీరలున్ను

అమెరికా — చైనా — జార్జెటు మున్నగు లెక్కలేనన్ని షా రకాలు ఇంకా యెన్నెన్నో ॥

ది

భారతీమార్టు లిమిటెడ్

109, [illegible]వీధి, మద్రాసు * [illegible], నెల్లూరు.

# పునరాయుధ నిర్మాణోద్యమంతో, అమెరికా వెంట నడుస్తున్న బ్రిటన్ బ్రతుకు 'పులినిచూచి వాతపెట్టుకున్న నక్క' చందమైంది!

# బ్రిటిష్ లేబర్ పక్షంలో ముసలం?

[illegible]

## లోకాలోకనం

'ఏకా'

[illegible]

—శేషం 16 పేజీలో

## వినదగిన విషయాలు

[illegible]

—శేషం 7 పేజీలో

## ఊసుపోక...

[illegible]

# ఆగ్నేయ ఆసియాలో మహావిప్లవ యుద్ధం?

## మాస్కో పెద్దలు తయారుచేసిన పథకాన్ని, మాస్కో తొత్తులు ఆచరిస్తారట!

[illegible]



[illegible]

